# నల్లద్దాల కళ్లజోడు

'కావ్యశ్రీ'

పదిగంటలకు ఆఫీసుకు వెళ్ళటం బాధగా నేవుంది. ఎండలో కళ్లు మండిపోతున్నాయి. అందుకని నల్లద్దాల కళ్ళజోడు కొందామని కాకినాడ వెళ్లాను. ఆవేళ శనివారం. సాయంకాలం నాలుగింటికి ద్వారకా లంచ్ హోమ్‌లో కాఫీ సేవించి బయటకు వచ్చి నిలుచున్నాను. కాలేజీనుంచి రకరకాల నల్లద్దాల కళ్లజోళ్లు సజీవంగా నడచిపోతున్నాయి. అవన్నీ నా ముఖాన్ని చూచి వెక్కిరిస్తున్నట్లుగా నా మనసెందుకో తహతహలాడసాగింది. ఏరకం కొందామా అన్న ఆలోచనలో పడ్డాను. రకరకాలు. వింత వింత-వివిధ పద్ధతుల కళ్ళజోళ్లన్నీ ఒక్కొక్కటీ నా మెదడులో తళుక్కున మెరయజొచ్చేయి.

ఇంతలో పిడుగులాంటి ఒక కేక. ఉలిక్కి పడ్డాను. నాముందొక నవనాగరికతా సుందరీమణి నిలుచునివుంది. ఎందుకో-ఏమిటో-అర్థంకాక కళ్ళప్పగించి చూస్తున్నాను. ఆమె కళ్ళకొక 'మంచి' నల్లద్దాల కళ్లజోడుంది. అది సరిగ్గా నేను కొందామని నిశ్చయించుకున్న రకమే! దాన్ని చూస్తూ తక్కిన ప్రపంచాన్నే మరచిపోయాను. ఇంతలోనే మరొక వురుము. "మీకే చెప్పేది! వినిపించటంలే! అలా చూస్తూ నిలుచుంటారే! తప్పుకోండి దారిలో" అన్న ఆమె మాటలు మొట్టికాయల్లాగ తగిలేయి. అప్పటి కర్థమయ్యింది ప్రస్తుత వాతావరణం. తప్పుకున్నాను. ఆమె చకచకా మేడమీదికి చక్కాబోయింది. నాచేత యింత పనిచేయించింది ఆ నల్లద్దాల కళ్లజోడేకదా! అది లేకపోతే అసలలా అమాయికంగా ఆమెవంక అదే లోకం చూడకపోదును. చూచినా ఆమె అవసరాన్ని గుర్తించి వెంటనే తప్పుకుందును. ఆ నల్లద్దాల కళ్లజోడేకదా యింతకూ కారణం-ఈ సంఘటన చూచినవాళ్లంతా నాగురించి యేమనుకుంటున్నారో" అన్న ఆలోచనతో మరలా యీ ప్రపంచాన్ని విడిచిపెట్టాను.

అబ్బా! జబ్బ విరిగిపోయిందే అనుకున్నాను. ఎవడో ఎత్తుడు బరువున వడేశాడు. ఆచరుపుతో నావళ్లు మండిపోయింది. నమలకుండా మ్రింగుదామన్నంత కసి పుట్టుకొచ్చింది. చర్‌మని వెనక్కు తిరిగేను...ఇంకేముంది నా వుద్రేకమంతా చచ్చి వూరుకుంది. అతని కళ్లకో మంచి నల్లద్దాల కళ్లజోడు వుంది. దానిని చూడగానే నా కోపమంతా జాలిగా మారిపోయింది. సందిగ్ధంలో పడ్డాను. ఏమిటి చేయటం. పాపం! నన్ను తన స్నేహితుడనుకొని అలా కొట్టివుంటాడు. అనుకున్నాను.....కానీ వాడింకా చేయి తీయడే భుజంమీదనుంచి. "ఎక్స్యూజిమీ" అనడే-చివరకు "సారీ" అనియైనా అనడే-పైగా నవ్వుతున్నాడు. ఈసారి నిజంగా కోపమొచ్చింది. తల వంచుకొనే ఇదంతా ఆలోచిస్తున్నాను. చాచిపెట్టి గూబమీద కొడదామనుకున్నాను. కొట్టటానికి సర్దుకున్నానుకూడాను. చచ్చాం! మరలా జ్ఞాపకమొచ్చింగి. కొడితే పాపం అంత అందాల కళ్ళజోడు విరిగి ముక్కలైపోదూ! అది చూచి నేను సహించగలనా - మరలా చల్లారేను. నిలువుచూపడింది. చూస్తూనే వున్నాను. కాని నాకేమీ కనిపించటం లేదు.

"అదేమిట్రా - అలా చూస్తున్నావు. పిచ్చిగాని యెత్తలేదుకదా" అన్నాడు. నాకు నిజంగా సిగ్గేసింది. వాడు నా ముఖ్య స్నేహితుడు దాసు. ఎంత పనిచేసింది ఆ కళ్ళజోడు. "ఆ నల్లద్దాల కళ్ళజోడు లేకపోతే నిజంగా వాడిని కొట్టేవాడినే... కాదు కాదు.....అది లేకపోతే అసలింత రభసజరిగేదేకాదు." అనుకుంది నా మనసు మా యిద్దరకు తెలియకుండా! నల్లద్దాల కళ్ళజోడు చూడగానే తక్కిన ప్రపంచాన్నే మరచిపోయేలాగ నా మనః ప్రవృత్తి యెందుకంతలా మారిపోతూ వుందో నా కర్థం కావటంలేదు.

ఇద్దరం కలసి రూముకు వెళ్లాం. మాటల ధోరణిలో నేను వచ్చిన పనివాడికి తెలిసింది "ఎందుకు కొనటం-వద్దు-నాదగ్గర రెండున్నాయి. నీకు నచ్చింది పట్టుకువెళ్లు" అన్నాడు. చివరకు వాడిమాటే నెగ్గింది నాకు నచ్చింది తగిలించుకొని సినిమా రోడ్డుకు బయలుదేరాం. ఇంకేముంది నా కక్కడిలేని ధైర్యం పుట్టుకొచ్చింది. నా కళ్లు ఇతరులకు కనిపించవుగా. ఈసారి నిర్భయంగా అందరివంక అన్ని కోణాలలో నుంచీ చూడవచ్చు; చూచి, ఎత్తుపల్లాలు-జాగ్రత్తగా-పరీశీలింపవచ్చు-అన్న సంబరంలో-ఒకప్రక్క సూర్యాస్తమయమయిపోతున్నా-గమనించకుండా యింకా అలాగే పెట్టుకు తిరుగుతున్నాను. ఇంతలో ఒక అమ్మాయి (B. A. లో నా క్లాస్‌మేటు) రిక్షా దిగి డబ్బులిస్తూ నావంక చూచింది. నేను ఆనవాలు తెలియననే నా వుద్దేశ్యం ఆ నమ్మకంతో ఆమె వంక "ఇలారా" అన్నట్లుగా చేయి వూపేను. జవాబు లేదు. ఇంకా అలాగే చూస్తుంది. మరలా వూపేను. రామరామ! చివరకు చిరునవ్వయినా విసరడేం! "ఏరా! అలా చూస్తుంది" అన్నాను. "అబ్బే! మరేముంది: నల్లద్దాల కళ్ళజోడుతో-ప్రపంచాన్ని మరచి- పళ్ళికిలిస్తున్న ఒక చదువుకున్న మూర్ఖుని చూచి" అన్నాడు మా కుర్రవెధవ. మరొక మొట్టికాయ తగిలింది.

"రండి బాబూ" అన్న పిలుపు. చూచేసరికి రిక్షావాడు. మరలా అదేమాట.

"ఎక్కడికి-?"

"తమరెక్కడికెడితే అక్కడికేబాబూ"

నాకు మతిపోయింది. నే నసలు వాడిని రమ్మనందే!

"నిన్నెవరు రమ్మన్నారని వచ్చావ్" అడిగేను.

"తమరు పిల్చారుగదా. బాబూ" అదో మాదిరిగా అన్నాడు.

"ఛా! ఛా! అసలు నేను పిలవందే"


"అదేటిబాబూ! తమల్లాంటోరే అబద్దాలాడాలా! పొమ్మంటే-పోతాంగానీ-యీమాత్రం దానికే అబద్దాలెందుకండి!" ఓ చిన్న లెక్చరు దంచాడు.

"కాస్త గుర్తించు మాట్లాడు! ఎవడు పిల్చేడు నిన్ను-" మావాడు సీరియస్‌గా

"ఉప్పుడుకదేటి బాబూ! రమ్మని చేత్తో సైగచేశారు. వత్తున్నానన్నా యిని పించుకోకుండా-నాలుగుసార్లు వూపేరు చేయి రమ్మని-మహా అరిజంటుగా" అన్నాడు కొంచెం కోపంగానే!


మేము మొగమొగాలు చూచుకున్నాం-తెల్లమొగాలు-వేశాం-ఏమిటి చేసేది. వాడికో బేడ డబ్బులిచ్చి బ్రతిమాలి పంపించాము-బలే గమ్మత్తులు చేస్తూవుండే నా నల్లద్దాల కళ్లజోడు!

పిక్చరు చూస్తున్నాం-కథ మంచి రసకందాయంలో వుంది. నాకు స్పృహ తప్పింది. తెరమీది ఒక వెధవ-సరిగ్గా నా జోడువంటిదే-అచ్చంగా-అదే ప్రేము-అదే షేపు-తగిలించుకొని తయారయ్యాడు. దానితో నా కళ్ళజోడుకు-ఒక ప్రత్యేకత-విశిష్టత-లభించాయి. ఎందుకంటే సినీ మాయాక్టర్‌ది నాదీ సమాసమే! రేపటి నుంచి లోకమంతా నావంక చాలా గౌరవ దృష్టితో చూస్తారు!...ఇంకా-ఇంకా..." లైట్లు వెలిగాయ్! మరలా తగిలిందిమరో మొట్టికాయ్! తర్వాత సినిమా యేమయ్యిందో నాకు తెలిస్తేగా! యీ మకు పోయి పడుకున్నాం!



నేను మాయింట్లోవాలు కుర్చీలో కదల కుండా కూర్చుని యేదో ఆలోచిస్తున్నాను. అలాగ కూర్చునే నిద్రపోవటం నా కల వాటు! కళ్ళజోడుమాత్రం అలాగే వుంది. ఇంతలో మా ఆవిడ స్నానంచేసి తువాలు చుట్టబెట్టుకొని చక్కా వచ్చింది. పలుకరించింది. నేను పలకలేదు. నిద్రపోతున్నాను అనుకుంది. అది మామూలేగా మరి! నేనుమాస్తూనేవున్నాను. కాని నా కళ్ళు మాఆవిడకు కనిపించటంలేదు పాపం! ఇంకేముంది! ఈసారి నాకళ్లు నిజంగా మూతలుపడ్డాయి. నా గుండెలు మహావేగంగా కొట్టుకుంటున్నాయి. లేద్దామనుకున్నాను కాని లేవలేకపోయాను. నేను నిద్రపోతున్నాననే మా ఆవిడ తీరిగ్గా చీర మార్చి కట్టుకుంటోంది. కోకకు ముడివెయ్యాలన్న సంగతి నాకంతవరకూ తెలియనే తెలియదు-ఫాంటు తప్పించి పంచయినా కట్టి వుండకపోబట్టి! వెంటనే వరూధిని, ప్రవరుడు జ్ఞాపకం వచ్చారు. మోహావేశంలో కోక ముడివూడిపోయిందని మనుచరిత్రలో పెద్దన వ్రాసింది పట్టి కల్ల-వచ్చి అబద్ధంగా తోచింది. ఎంత యిదైతేమాత్రం-దాని మొఖం ముండ-అంత గట్టిముడి-ఒకటికాదు. రెండు-తామంతట నవి వూడిపోవటమే-ఆవర్ణన-అసంభవంగా-అక్రమంగా-అ సందర్భంగా తోచింది. పెద్దనగారిమీద కోపంవచ్చింది. "ఇదేమిటయ్యా! యీ కోతలు. యీమాత్రం చిన్న విషయం యథార్థంగా చిత్రించలేకపోయేవు. యింకెందుకయ్యా నీ చరిత్ర! మమ్మల్ని చదవమనకు" అని విసరి పారేశాను. టపీ మంది చేయి మంచానికి తగిలి. విరిగినంత పనిజరిగింది. కన్ను తెరచాను. కటికచీకటి-ఆవిడా లేదు. ఆ అందమూలేదు. మనుచరిత్రాలేదు. పెద్దనాలేడు. లైటువేశాను. మా ఋషుద్దాయిమాత్రం నిద్రపోతున్నాడునో రావళించి! వెంటనే నా నల్లద్దాల కళ్ళజోడు జ్ఞాపకంవచ్చింది. చూశాను. పాపం టేబిలుమీదనే వుంది. దానికేం తెలుసు నా హృదయావేదన.

మరునాడు, ఇంటికిపోతూ- కారులో-అందరి ముఖాలవంకా, అందులోను ఆడవాళ్ళ, ముఖ్యంగా-పడుచువాళ్ల ముఖాల వంక తేరిపార చూస్తున్నాను. నా మాపు లెంత ఓరగావున్నా-మారుగావున్నా యెవరికీ తెలియవుగా. వట్టప్పుడు ఇతరులకళ్లల్లోకి అందులోను ఆడవాళ్ళ కళ్లల్లోకి అసలు చూడలేం. కాని నా నల్లద్దాల కళ్ళజోడు నాకు చక్కటి అవకాశాన్ని ప్రసాదించింది. అందరి ముఖలక్షణాలు తీరికగా పరిశీలిస్తున్నాను. చివరకు తేలింది. అందరూ నన్నొకవింతమృగంలా చూడటంలేదు కదా అన్న అనుమానం.



కిటికీముందు కూర్చుని అద్దంలో అందాలు చూసుకుంటున్నాను, నల్లద్దాలకళ్ల జోడుతగిలించుకుని ...ఆ అమ్మాయి కూడా నా వంకే నిదానంగా చూస్తోంది.

ఇంటికిచేరాను. నన్ను చూడగానే చేతులు చాపి మీది కురికే మావాడు రమ్మన్నా రావటంలేదు. పైగా నావంక చూచి యేడుస్తూ తల్లిని గట్టిగా పట్టుకుంటున్నాడు. "అదండీ పాపం గానుగెద్దు కళ్ళ గంతల్లాంటి మీ నల్లద్దాల కళ్ళజోడు చూచి భయపడుతున్నాడండి!" అంటూ నా కళ్ళజోడు తీసి అబ్బాయిని అందించి లోనికి పోతూవుంది. అంతలో చటుక్కున రాత్రి కల జ్ఞాపకంవచ్చింది.

భోజనాలయిపోయి తీరుబడిగా వున్నానుగదా అని కిటికీముందు కూర్చుని

# "అమవస నిశి"

★

వీథి మళుపున పైకి లేచిన
జువ్వ పువ్వులు బద్ధకంగా ఆవులించాయి
చూరు నీడను చుట్ట చుట్టిన
శునకరాజం సామగానం ఆలపించింది.
బద్ధకంగా కోటువిప్పిన మధ్యతరగతి కుటుంబీకుడు
శాకపాకా లేమిటంటూ భార్య నడిగాడు.
జమీన్దారుని దివాణంలో
ఔటు ప్రేల్పులు చూసి చూసీ
గెంతుకుంటూ కుర్ర వెధవా
ఇంటికొచ్చాడు
తండులాలూ నిండుకున్నాయ్, ప్రొద్దుటన్నం
ఆకుకూరా మూతపెట్టీ వుంచినానని భార్య
చెప్పింది.
"నాన్న, నాన్నా నాకునాకూ తిచ్చుబుడ్లూ తిసింద్రీలూ
తపాకాయలు, మతాబాలూ తెచ్చిపెత్తేవా
అల్ల యింటో చూడునాన్నా ఎన్ని ఎన్ని
తిచ్చుబుడ్లూ, తిసింద్రీలూ, మతాబాలూ
కాల్చినారోనూ."
మొండి మొలతో గంతులేసే
కుర్రవెధవా వీపు నర్వం
విమానం మోతెత్తి పోయింది.
కూనిదీర్ఘం మొదలుపెట్టిన కుర్రకుంకని
బుజ్జగిస్తూ
కొర కొరా చూసింది అటువైపు!
చుర చురా కాల్చేటి కోశం
కళ్లురూపందాల్చి ఆయమ చెంపమీదా
ఛెళ్ళుమన్నాది!
బాణసంచా బుట్టతోటీ, కొత్తచీరా జాటీతోటీ
తలుపు తెరుచుకు నాన్నగారూ లోని కొచ్చారు
కళ్ళనీళ్ళా దాచిపెట్టీ కలకవంకతో తుడుచుకుంటూ
స్వాగతం చెప్పింది నాన్నకి మంచితీర్థంతో,
మతాబా ముత్యాలతోటీ టపాకాయల సద్దుతోటీ
అంధకారపుటమావాస్య కొత్తవెలుగులు
కొసరి యిచ్చింది.

"స్వర్ణకాంత్"

# నల్లద్దాల కళ్లజోడు

అద్దంలో అందాలు చూసుకుంటున్నాను నల్లద్దాలకళ్ళజోడు తగిలించుకుని. మేమున్న యింటివాళ్ల అమ్మాయి చాలా అందంగా వుంటుందని మా ఆవిడ రెండుమూడుసార్లు చెప్పింది. చూద్దామంటే కనిపించదు. నన్ను చూడగానే తుర్రుమంటుంది ఇప్పుడాఅమ్మాయి మా కిటికీ కెదురుగానున్న దారంపటవస్తూవుంది. చూశాను. అబ్బా! నిజంగా చాలా అందంగావుందే! ఇంకా చూస్తున్నాను. ఆ అమ్మాయి కూడా, నావంకే-నిదానించి-చూస్తూవుంది! నేను తల క్రిందికి వంచివుండటము, ఎదురుగా అద్దముండటం చూచి నేను అద్దములో చూచుకుంటున్నాననుకొని నావంక చూస్తూ నిలబడిపోయింది. ఈమారు ఆమెను మరింత శ్రద్ధగా చూశాను. పాపం నాకళ్ళామెకు కనిపించటంలేదుగా నాకు నవ్వువచ్చింది: గెడ్డం క్రింద చేయి పెట్టుకొని నవ్వుకుంటున్నాను. నేను అద్దంలో పోజులు కొట్టంకుంటూ మురిసిపోతున్నాను కాబోలు ననుకొని ఆపిల్లకూడా నవ్వుకుంటోంది నోటిలో పైటచెంగు కుక్కుకుంటూ. ఇంక నాకు నవ్వాగిందికాదు. గట్టిగా నవ్వాను. తల పైకి లేచింది. అంతే అందాల చందమామ అదృశ్యమయ్యింది. ఎన్నాళ్ళనుంచో యెంతగా ప్రయత్నించినా చూడలేక పోతున్నయీ అమ్మాయిని యీవేళ యీ విధంగా చూపించి పుణ్యం కట్టుకుంది నా కళ్ళజోడు! ఎంతమంచిది నా నల్లద్దాల కళ్ళజోడు!

★

మేష్టారు:- గొడుగుల వల్ల ఉపయోగ మేమిటి?

విద్యార్థి:- వర్షంలో తడవకుండా ఉండటానికి.

మేష్టారు:- సరే. వర్షంవల్ల ఉపయోగ మేమిటి?

విద్యార్థి:- గొడుగులమ్మే వాళ్లు బాగుపడటం.